# మల్కాజ్ గిరి ప్రాంతాన్ని సీఎం గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు

## మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు





తెలంగాణ వీణ - కూకట్ పల్లి....రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్ గిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్ అధ్యక్షతన ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి , పట్నం మహేందర్ రెడ్డి,పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డి ని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు పరిచయం చేసి వారి గెలుపుకు సహకరించాలని కోరిన తుమ్మల, నాగేశ్వరరావు ,సింగిరెడ్డి, హరి వర్ధన్ రెడ్డి మరియు కూకట్పల్లి ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ . అభ్యర్థి పరిచయ కార్యక్రమం అనంతరం, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ, మల్కాజ్ గిరి ప్రాంతాన్ని మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారనీ ,రేవంత్ రెడ్డి కి కొడంగల్ ఎలాగో, మల్కాజ్ గిరి ప్రాంతం కూడా అలాంటిదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిపించి పంపించడంతో వారి ప్రతిష్ట అధిష్టానం వద్ద పెరిగి నేడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారనీ.అదేవిధంగా స్థానికులైన సునీత మహేందర్ రెడ్డి ని ఇక్కడి నుంచి గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే నియోజకవర్గానికి అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం అత్యధికంగా నిధులను తెచ్చుకునే వెసులుబాటు ఉంటుందనీ, సునీత మహేందర్ రెడ్డి గత 20 ఏళ్లుగా ఉమ్మడి రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ గా ఉండి ఎంతో అభివృద్ధి చేశారు.సునీత మహేందర్ రెడ్డి దంపతులకు ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉందనీ.

సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి తెలంగాణ ప్రాంతం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారనీ. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మన పార్లమెంటు నియోజకవర్గాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలనీ ,పార్లమెంటు నియోజకవర్గాన్ని గెలిపించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాహుల్ గాంధీ కి, సోనియా గాంధీ కి బహుమతిగా ఇవ్వాలనీ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం శ్రీరంగం, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి , సేరి సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్ , కాంగ్రెస్ స్టేట్ మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి మరియు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశాభి అభివృద్ధి సంక్షేమానికి చేస్తున్న మోదీ ని మరోసారి ఆశీర్వదించండి

## ... కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ వీణ/తార్నాక: దేశ అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని మరోసారి ప్రజల ఆశీర్వదించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మరో సారి ఆశీర్వదించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తార్నాకలోని శ్రీకర్ శ్రీ శ్రీవాస్ అపార్ట్మెంట్స్ లో బిజెపి జిల్లా కార్యదర్శి వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు. అదేవిధంగా ఎస్-ఎస్ హైట్స్, కళాకృతి వాసులతో ఆయన వేరు వేరుగా సమావేశమై ప్రధాని మోడి పాలనను మరో సారి ఆశీర్వదించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బిజేపిని మహిళలు ఎంతో ఆదరిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని మోది కృషితో వందలాది కోట్ల వ్యయంతో బేగంపేట్ ఏయిర్ పోర్టు అభివృద్ధికి శంకుస్థాపన చేశారని, సికింద్రాబాద్. నాంపల్లి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి, 4 వందేభారత్ ట్రైన్లను తెచ్చారని, ఎంఎంటీఎస్ మూడో దశపనులను పూర్తి చేశామని, చర్లపల్లి టర్మినల్ అభివృద్ధితో పాటు త్వరలో నగరానికి రీజనల్ రింగ్ రోడ్డు రాబోతుందని చెప్పారు. ఇంకా అభివృద్ధి కోసం మరో సారి బిజేపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో ఎప్పుడు 40 శాతం ఓటింగ్ ఉండదని అందరం ఓటుపై దృష్టి సారించాలని సూచించారు. దేశ భవిష్యత్ కోసం ఓటు వేయాలని పేర్కొన్నారు. అవినీతి రహిత పాలనందిస్తున్న మోది ప్రభుత్వం అనేక సంస్కరణలను చేపట్టిందన్నారు. శాంతి భద్రతలు, దేశ భద్రత మౌలిక వసుతుల ఏర్పాటుకోసం బిజేపీ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్, ముస్లీం మహిళల కోసం త్రిపుల్ తలాఖ్ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. 50 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ కేవలం 10 ఏళ్లలో 12 లక్షల కోట్ల అవినీతి చేసిందని ఆరోపించారు. ఈ విషయాన్ని సుప్రీం కోర్టు చెప్పిందని కాగ్ రిపోర్ట్ ఇచ్చినటువంటి పరిస్థితి మనకు కనిపిస్తుందన్నారు. గతంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐ సంస్థలు ఉగ్ర సంస్థలు మన బస్తీల్లో, మన నగరంలో ఏ విధంగా బులపడ్డాయో మనందరికి తెలుసునన్నారు. గూకుల్ చాట్. లుంబిని పార్క్ లాంటి ప్రదేశాల్లో మన బిడ్డల్ని పొట్టన పెట్టుకున్న విషయం మనందరికి తెలుసునన్నారు. శ్రీకర్ శ్రీవాస్ అపార్ట్మెంట్స్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్ రావు, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి, నాయకులు శాస్త్ర మసుందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి మేకల సారంగపాణి, ప్రభుగుప్త, రవిప్రసాద్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి మల్లింటి వీరన్న, కొన్నె సంపత్, సందీప్ రాజ్, కనకట్ల హరి, శారద మల్లేశ్, రాముడవర్మ, ఉపేందర్ యాదవ్, నరేష్, గునిగంటి కేదారి, అపార్ట్మెంట్ వాసులు శాస్త్రీ, శ్రీని వాస్, శ్రీహరి, ఏఆర్, ప్రసాద్, కేవి. రావు, శ్రీదేవి, రమాదేవితో పాటు పలువురు పాల్గొన్నారు.

# పెళ్లింట అంతులేని విషాదం

## పెళ్లి కూతురి తల్లి, అన్న, బంధువు మృతి - మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**శ్రీపొట్టి శ్రీరాములు,మార్చి29:** రోడ్డు ప్రమాదం పెళ్లింట అంతులేని విషాదాన్ని నింపింది. వివరాలు.. కందుకూరు పట్టణంలోని విప్ప గుంటలో నివాసముంటున్న రాయని అరుణ (50), రమణయ్య భార్యాభర్తలు. రమణయ్య సుమారు 20 ఏళ్ల క్రితం భార్యతో విభేదించి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆమె కోవూరు రోడ్డులో టిఫిన్ దుకాణాన్ని నిర్వహించుకుంటూ తన ఇద్దరి పిల్లలను పెంచి పెద్ద చేశారు. ఈ క్రమంలో కుమార్తె స్రవంతికి తెలంగాణలోని ఖమ్మం జిల్లా పాల్వంచకు చెందిన అశేష్ అనే యువకుడితో వివాహం నిశ్చయమైంది. పాల్వంచలోని వరుడి ఇంట్లో బుధవారం రాత్రి ఘనంగా పెళ్లి జరిగింది. అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో అరుణతో పాటు కుమారుడు వేణుగోపాల్, మేనల్లుడు వినోద్, అతని భార్య తల్లపనేని దివ్య (30), వారి కుమారుడు మణి, మరో బంధువు గుళ్లాపల్లి శ్రావణి (22) కలిసి కారులో కందుకూరు బయల్దేరారు. వాహనాన్ని వేణుగోపాల్ నడిపారు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో సూరారెడ్డిపాళెం వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టింది. ప్రమాదంలో అరుణ, దివ్య, శ్రావణి అక్కడికక్కడే మృతి చెందగా.. వేణుగోపాల్, వినోద్, మణి తీవ్రంగా గాయపడ్డారు. ఒంగోలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వీరు చికిత్స పొందుతున్నారు.అప్పటి వరకు పెళ్లిలో ఆనందంగా గడిపిన వారు అంతలోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. తల్లి, బంధువులు రోడ్డు ప్రమాదంలో మరణించారనే వార్త తెలిసి కొత్త పెళ్లి కూతురు స్రవంతి కన్నీరుమున్నీరయ్యారు. దివ్య భర్త వినోద్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆమె భర్త, తన ఐదేళ్ల కుమారుడు మణితో కలిసి అక్కడే నివాసం ఉంటున్నారు. మేనత్త కుమార్తె వివాహం కావడంతో వినోద్ కుటుంబంతో కలిసి రెండు రోజుల క్రితమే కందుకూరొచ్చారు. అయితే ఊహించని ప్రమాదంలో దివ్య మృతి చెందారు.పెళ్లి కోసమే హైదరాబాద్ నుంచి వచ్చిన శ్రావణి మృతి చెందడం తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మికి మింగుడు పడని ఘటనగా మారింది. శ్రావణి కుటుంబం చాలా కాలంగా హైదరాబాద్‌లో ఉంటోంది. డిగ్రీ పూర్తి చేసిన ఆమె ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. స్రవంతి పెళ్లి కోసమని శ్రావణి కందుకూరు వచ్చారు.

## వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నకిరబోయిన రజిత



**తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి** నర్సంపేట మండలం రామవరం గ్రామం చెందిన నకిరబోయిన రజిత వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నియామక పత్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ చేతుల మీదుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్సంపేట మండలం కార్యదర్శి జినుకల సంపత్ ఎర్ర మోహన్ గ్రామ పార్టీ కార్యదర్శి మోతె కరుణాకర్ జినుకల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంట

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు





**తెలంగాణ వీణ / వరంగల్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు అన్నారు శుక్రవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళ యూత్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే నాగరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని విలీన గ్రామాలను వరంగల్ నగరంతో సమానంగా అభివృద్ధి చేస్తానన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్ కోశాధికారి ఆర్మూర్ కుమార్ సీనియర్ నాయకులు ఈర్ల రాజు ఎండి నజీమా ఓర్సు అంజయ్య, ఉబిది సారంగం కస్తూరి భరత్ జక్కుల ప్రశాంత్%ఎ%కొమ్ము వినయ్ పిట్ట సుధీర్ సాయి రేవతి కోమల తదితరులు ఉన్నారు

## ఉర్సు దర్గా పెద్దలైన ఉబెద్ బాబాను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఫరాజ్





**తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి**

వరంగల్ ఉర్సు దర్గా ఉత్సవాలు గత ఫిబ్రవరి నెలలో ప్రారంభించారు అందుకు ఉర్సు ప్రాంతంలోని దర్గాలో మూడ్రోజులపాటు సాగిన ఉత్సవాలలో నేను వేరే దేశంలో ఉన్నందున పాల్గొనలేకపోయానని మహమ్మద్ ఫరాజ్ తెలిపారు దర్గాలో మాషూక్ రబ్బానీ 468వ ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు దగ్గర ఉండి పూర్తిస్థాయిలో పనిచేసిన మాషూక్ రబ్బానీ రహమతుల్లా అలై 13వ తరానికి చెందిన వారసులు, దర్గా పీఠాధిపతుల తరువాత పెద్ద మనిషి మహమ్మద్ ఉబేద్ బాబాల నేతృత్వంలో హజ్రత్ మాషూక్ రబ్బానీ దర్గా ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చేసిన పనుల నిమిత్తం కొరకు వరంగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఫరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉబెద్ బాబా సాహెబ్ ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూలమాల వేసి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎంఏ బాసిత్ తాహెర్ సాహబ్ తదితరులు పాల్గొన్నారు

